***RELEASED FROM***

***CPI(M) State Office***

H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**విజయవాడ,**

**తేది : 11 మే, 2020.**

**శ్రీయుత వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి గారికి,**
గౌరవ ముఖ్యమంత్రి,
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
వెలగపూడి.

**ప్రచురణార్థం:** ఈరోజు వామపక్ష పార్టీలు ముఖ్యమంత్రికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం.
**– జె.ప్రభాకర్,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : ఎల్.జి. పాలిమర్స్ బాధితులకు న్యాయం చేయాలని కోరిన గ్రామస్తులపై, ఇతర నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని కోరుతూ...**

ఆర్యా!

విశాఖపట్నం ఎల్.జి.పాలిమర్స్ యాజమాన్యం భద్రతా చర్యల నిర్లక్ష్యం ఫలితంగా ప్రమాదకర రసాయనాలు లీకై 12 మంది మరణించారు. వందలాది మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇంకా అనేక మంది అనారోగ్యాలతో చెల్లా చెదురయ్యారు. ఈ ప్రమాదంతో చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. జిల్లాలో తరచూ పరిశ్రమల్లో ప్రమాదం జరుగుతున్న నేపథ్యంలో ప్రమాదకర కెమికల్ పరిశ్రమను నివాస ప్రాంతాల నుండి తరలించాలని ప్రజల్లో ఆందోళన బయలుదేరింది. ఈ వాస్తవాన్ని గుర్తించకుండా స్థానికులతో సహా ప్రజాసంఘాల నాయకులపై ఇప్పుడు 48 మంది మీద కేసులు పెట్టి అరెస్టు చేశారు. శిక్షించాల్సిన యాజమాన్యం మీద చర్యలు లేవు కానీ గ్రామస్తులతో సహా రాజకీయ పార్టీల నాయకులపై కేసులు పెట్టడం గ్రామాల్లోని వేలాది మంది ప్రజలకు ప్రభుత్వ వైఖరిపై తప్పుడు సంకేతాలను ఇస్తుంది. వాస్తవ పరిస్థితుల రీత్యా మీరు జోక్యం చేసుకొని తక్షణమే కేసులు ఉపసంహరించుకోవడానికి ఆదేశాలు జారీ చేయాలని కోరుతున్నాము.

కేసు నమోదు చేయబడినవారిలో సిపిఐ రాష్ట్ర సమితి సహాయ కార్యదర్శి జె.వి.వి. సత్యనారాయణ మూర్తి, సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ సభ్యులు బి.గంగారావు, సిపిఐ నగర కార్యదర్శి యం.పైడిరాజు, సిపిఐ(యం) నగర కార్యదర్శివర్గ సభ్యులు కుమార్, సిఐటియు నాయకులు వెంకటరెడ్డి, బి.వెంకటరావు, అప్పలరాజు, ఎఐటియుసి నాయకులు బూసి వెంకటరావు లు ఉన్నారు.

అభివందనములతో...

Ramakrishna
**(కె.రామకృష్ణ)**
సిపిఐ

**(పెనుమల్లి మధు)**
సిపిఐ(యం)

సం/-
**(వై.సాంబశివరావు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

సం/-
**(జాస్తి కిషోర్‌బాబు)**
సిపిఐ(యంఎల్)

సం/-
**(కాటం నాగభూషణం)**
యంసిపిఐ(యు)

సం/-
**(బి.బంగార్‌రావ్)**
సిపిఐ(యంఎల్) లిబరేషన్

సం/-
**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**
సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)**
యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)**
ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)**
రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ